ఆశీర్వదించి గెలిపిస్తే .. మరింత అభివృద్ధి చేస్తా..

● బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్

బజార్‌హత్నూర్ : వర్తమన్నూర్ గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్, మాజీ ఎంపీ నగేశ్

బజార్‌హత్నూర్, నవంబర్ 22 : బోథ్ నియోజకవర్గంలో మరింత అభివృద్ధి కోసం తనను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ అన్నారు. బుధవారం మండలంలోని పిప్పిరి, వర్తమన్నూర్, గిర్నూర్ గ్రామాల్లో మాజీ ఎంపీ నగేశ్‌తో కలిసి గడపగడపకూ వెళ్లి ప్రచారం చేశారు. అంతకుముందు గ్రామాల్లోకి విచ్చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్, మాజీ ఎంపీ నగేశ్‌కు ప్రజలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని, అది సీఎం కేసీఆర్ నిధులు మంజూరు చేయడంతోనే సాధ్యమైందని అన్నారు. పిప్పిరి గ్రామంలోని బీడీ కార్మికులతో ముచ్చటిస్తూ కేసీఆర్ అందిస్తున్న బీడీ పింఛన్ ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని, 200 పింఛన్ రెండు వేలకు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌ది అని రాబోయే రోజుల్లో ఐదు వేలకు పెంచడం ఖాయమని వివరించారు. ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, రైతులు, ప్రజలకు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఆగం కావద్దు ..ఆలోచించి ఓటేయండి

-మాజీ ఎంపీ నగేశ్

ప్రజలు ఆగం కావద్దు తప్పుడు మాటలు నమ్మి మోసం చేసే వారిని ఎన్నుకోవద్దు.. మళ్లీ ఒక్కసారి పొరపాటు చేస్తే ఐదేండ్ల పాటు గొసపడాల్సి వస్తదని మాజీ ఎంపీ నగేశ్ అన్నారు. గ్రామాల్లోకి కాంగ్రెస్, బీజేపీ నాయకులు వచ్చి జూటేబాతు మాటలు చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారని అలాంటి వారిని నమ్మిపోసపోవద్దు. సీఎం కేసీఆర్ పాలనలో గడపగడపకూ సంక్షేమ ఫలాలు అందాయి. మళ్లీ కేసీఆర్ సర్కారే వస్తుంది. ప్రజలు ఆగం కాకుండా బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నారమ్మ, కృష్ణ, పాక్స్ చైర్మన్ మేకల వెంకన్న, ఎంపీటీసీలు మురళి, ఈశ్వర్, యువజన సంఘం అధ్యక్షుడు డుబ్బుల చంద్రశేఖర్, నాయకులు కానిందె ఉద్దోవ్, చిల్కూరి భూమయ్య, నానం రమణ, అల్కె గణేశ్, బొడ్డు భోజన్న, మడిగే రమేశ్, నారడి మల్లేశ్, తాండ్ర శ్రీనివాస్, మడిగే రమణ, సకేశ్, భగత్ వినోద్, లక్ష్మణ్, జనార్దన్, భోజన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి... అభివృద్ధి చేస్తా

సొనాల, నవంబర్ 22 : తొమ్మిదేండ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ఇన్‌చార్జి మాజీ ఎంపీ నగేశ్, బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ కోరారు. బుధవారం సొనాలలో ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, బోథ్ సర్పంచ్ సురేందర్ యాదవ్, సొనాల సర్పంచ్ సదానందం, బోథ్ కన్వీనర్ నారాయణ రెడ్డితో కలిసి ప్రచారం చేశారు. ప్రచారానికి వచ్చిన మాజీ ఎంపీ నగేశ్, జాదవ్ అనిల్‌కు మహిళలు మంగళహారతులతో బ్రహ్మరథం పట్టారు. ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ లేక పంటలు ఎండిపోయేవని, తెలంగాణ వచ్చాకే పంటలకు 24 గంటల ఉచిత కరెంట్ కేసీఆర్ ప్రభుత్వం ఇస్తున్నదని, కల్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్ వంటి పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మాణ్ సింగ్, బీఆర్ఎస్ బోథ్ పట్టణ అధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్, ఎంపీటీసీలు జమున-రాజేశ్వర్, సునీత-రోహిదాస్, గులాబ్‌సింగ్, గౌతమ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్, ఈశ్వర్, నరేందర్, జుగదిరావ్, అభిలాష్, హరీశ్, సుధీర్ రెడ్డి, సుగుణాకర్, అమృత్ రావ్, భీం రావ్ పాటిల్, శ్రీకాంత్, గణేశ్, షాదుల్లా, రాజు, కన్నా, సంతోష్, దినేశ్, శరత్, మహముద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్ : సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్

తాంసి: తలమడుగు మండలం కజ్జర్లలో...



గుడిహత్నూర్: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్‌కు ఓటేస్తే అంధకారమే..

● తాంసి జడ్పీటీసీ తాటిపెల్లి రాజు

● జాదవ్ అనిల్‌కు మద్దతుగా గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ నేతల ప్రచారం

తాంసి: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తాంసి, నవంబర్ 22: కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే అంధకారం తప్పదని, వ్యవసాయం పూర్తిగా ఆగమైతదని జడ్పీటీసీ తాటిపల్లి రాజు అన్నారు. బుధవారం మండలంలోని గోట్కూరి సావర్గామ, బండల్‌నాగపూర్, కప్పర్ల, పాలోడి గ్రామాల్లో ఎంపీపీ మంజులా శ్రీధర్ రెడ్డితో కలిసి ప్రచారం చేపట్టారు. ఓటర్ లిస్టుల బ్యాలెట్ బాక్సుల నమూనాలను బీఆర్ఎస్ నాయకులకు అందించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. అలాగే మండలకేంద్రంలో సర్పంచ్ స్వప్న-రత్న ప్రకాశ్ యువ సైన్యంతో కలిసి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ సురకుంటి మంజులాశ్రీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ముచ్చ రేఖా రఘు, సర్పంచ్‌లు సదానందం, వెంకన్న, తూర్పు బాయి యశ్వంత్, అశోక్, జ్యోతి నర్సింగ్, కుంట సరిత కేశవ్ రెడ్డి, మునేశ్వర్ భరత్, బీఆర్ఎస్ నాయకులు లింగారెడ్డి, లక్ష్మిపతి, కాంత్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ గోవర్ధన్ రెడ్డి, కీర్తి అరుణ్‌కుమార్, రమేశ్, వెంకటరమణ, రఘు, నారాయణ, మహేందర్, సిరిగిరి దేవేందర్, కల్యాణ్, విలాస్, లింగన్న, ఆశన్న, సంతోష్ రెడ్డి, కార్తీక్, సాయిరాం, సృజన్ రెడ్డి, ప్రసాద్, అశోక్, సాయి, రాహుల్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను దీవించండి

బోథ్, నవంబర్ 22: పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్‌ను దీవించాలని పార్టీ మండల కన్వీనర్ డీ నారాయణరెడ్డి అన్నారు. బోథ్‌లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటేసి జాదవ్ అనిల్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్‌యాదవ్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు బీ శ్రీధర్‌రెడ్డి, నాయకులు అల్లకొండ ప్రశాంత్, మల్లెపూల సుభాష్, బొడ్డు శ్రీనివాస్, సత్యనారాయణ, రాకేశ్, మల్లేశ్, ఎంపీటీసీ జుగదిరావ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేరడిగొండ : రేంగన్‌వాడీలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సొనాల మండలంలో

సొనాల, నవంబర్ 22: సొనాల మండలంలోని సాకెర, సూర్యనగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గడప గడపకూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మాణ్ సింగ్, నాయకులు రాథోడ్ రాయలు, రాంచందర్, రవీందర్, ఆత్మారాం, నరేశ్, సునీల్, కళాబాయి, లక్ష్మీ బాయి, పద్మ పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు

గుడిహత్నూర్, నవంబర్ 22 : బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు తిరుమల్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు జాదవ్ రమేశ్, ఆడె శీల, సర్పే సోంబాయి, సుధాకర్ రెడ్డి, కేంద్రే వెంకట్‌రావ్, గజానంద్ గిత్తే, లింగంపెల్లి రాజేశ్వర్, మాధవ్, ముండె సంజీవ్, ప్రకాశ్, పాండురంగ్, జమీల్, ఎండీ గఫార్, రావణ్ ముండె, పవార్ రవీందర్, జంగు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరడిగొండ మండలంలో..

నేరడిగొండ, నవంబర్ 22 : బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ గెలుపు కోసం మండలంలోని రేంగన్‌వాడీ, సుర్దాపూర్, భవానీతండా, గంభీర్‌తండా, బుద్దికొండ, రోడ్ లఖంపూర్, చించోలి గ్రామాల్లో ఎంపీపీ రాథోడ్ సజన్, మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, సర్పంచ్ పెంట వెంకటరమణ, విశాల్‌కుమార్, ఎంపీటీసీ అంబేకర్ పండరి, సీనియర్ నాయకులు గాదె శంకర్, ఉప సర్పంచ్ ఫయాజ్, నాయకులు కరణ్ సింగ్, భూషణ్, కైలాస్, కొయ్యడి గంగయ్య, నారాయణ, గులాబ్‌సింగ్, జాదవ్ రమేశ్, రాథోడ్ రాజశేఖర్, సురేందర్, ఎస్‌కే బాబా పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే సుస్థిర పాలన

సొనాల, నవంబర్ 22 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సుస్థిర పాలన సాధ్యమని ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సొనాల బీఆర్ఎస్ కమిటీ అధ్యక్షుడు సోమన్న, ఏఎంసీ డైరెక్టర్ అమృత్ రావ్, అభిలాష్, సుధీర్ రెడ్డి, హరీశ్, సుగుణాకర్, సంతోష్, భీంరావ్ పాటిల్, లక్ష్మణ్, మహేశ్వర్, సునీల్, గంగారాం, రాజు, రవీందర్, దేవ్‌రావ్, రాజారాం, సంజయ్, సంఘపాల్, శంకర్, నరేందర్, మల్లయ్య, సుదర్శన్, ఎర్రన్న, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండలో..

ఇచ్చోడ(సిరికొండ), నవంబర్ 22 : సిరికొండలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల శాఖ సీనియర్ నాయకులు ఓరగంటి పెంటన్న, ఎండీ ఇక్బాల్, ఉపసర్పంచ్ తొకల చందు, గొర్ల రాజన్న, లతీఫ్, నర్సయ్య, కంచం లక్ష్మణ్, బియ్యాల మల్లేశ్, సంతోష్ ఎల్పుల మల్లేశ్, సూర్యవంశీ, రాజు, జింక లక్ష్మణ్, ఓరగంటి లస్మన్న, సంటి భూమన్న, బొడ్డు సురేశ్, ప్రభాకర్, మల్లారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

తలమడుగు మండలంలో

తాంసి(తలమడుగు), నవంబర్ 22: తలమడుగుతో పాటు కజ్జర్ల, రుయ్యాడి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్‌కుమార్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు గోక జీవన్ రెడ్డి, ఉప సర్పంచ్ ప్రశాంత్, జై భారత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దేవీదాస్, మాజీ సర్పంచ్ తలారి నారాయణ, చిన్నాన్న, తిరుపతి అగ్గిమల్ల రమణయ్య, సుధాకర్, ఈరన్న నవీన్ రాజు, చందు, జీవన్, భూమన్న, కల్యాణ్, యోగేశ్, విజయ్ రాజ్, ఎల్చల పోచన్న, కిష్టన్న, వెంకన్న పాల్గొన్నారు.

సొనాలలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ తుల శ్రీనివాస్

ఇచ్చోడ: సిరికొండలో ఈవీఎంపై బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు